# 12ఏళ్ల పాలనలోనూ శత్రువులేనా? కేంద్రంపై అన్నామలైఫైర్

ఢిల్లీలో నిరసనకారులపై పోలీసు బలప్రయోగాన్ని, భావప్రకటనా స్వేచ్ఛను అణచివేస్తున్న తీరును తీవ్రంగా తప్పుపడుతూ ఆయన సోషల్ మీడియా వేదికగా సుదీర్ఘమైన పోస్ట్ చేశారు. కేంద్రంలో 12 ఏళ్లకు పైగా అధికారంలో ఉన్నప్పటికీ, ప్రభుత్వం తన ప్రాధాన్యతను కాపాడుకోవడానికి నిరంతరం కొత్త శత్రువులను సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని, ఇది నిజంగా విచారకరమని వ్యాఖ్యానించారు.

**2011 నాటి మోదీ వ్యాఖ్యలతో పోలిక :** ఢిల్లీలో 'కాక్రోచ్ జనతా పార్టీ' నిర్వహించిన నిరసనలపై పోలీసులు వ్యవహరించిన తీరును ప్రశ్నిస్తూ, 2011 నాటి సంఘటనను అన్నామలై గుర్తుచేశారు. ఆనాడు ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో జరిగిన అవినీతి వ్యతిరేక పోరాటంపై పోలీసుల చర్యను అప్పటి గుజరాత్ సీఎం నరేంద్ర మోదీ తీవ్రంగా నిరసించారని పేర్కొన్నారు. అయితే, నేడు పరిస్థితులు మారాయని, ప్రభుత్వ విధానాలను లేదా చట్టబద్ధమైన ప్రక్రియ ఉల్లంఘనలను ప్రశ్నించే వారిపై వెంటనే అణచివేత చర్యలు ప్రారంభమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నలు అడిగితే 'విదేశీ ఏజెంట్లు' అని, 'దేశద్రోహులు' అని ముద్ర వేసి దాడి చేస్తున్నారని మండిపడ్డారు.

**సిజెపికి ఉచిత ప్రచారంపై అనుమానాలు :** సిజెపి నిరసనలపై బీజేపీ స్పందిస్తున్న తీరును కూడా అన్నామలై తప్పుపట్టారు. దసరా వేడుకల సమయంలో బొద్దింక బొమ్మను తగలేయడం వంటి చర్యల ద్వారా సిజెపికి జాతీయ స్థాయిలో ఉచితంగా పబ్లిసిటీ కల్పిస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష ఓట్లను చీల్చే వ్యూహంలో భాగంగానే ఆ పార్టీని పెద్దదిగా చేసి చూపుతున్నారా అన్న అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఉచితంగా ప్రచారం చేయడంలో సిజెపికి బీజేపీ కంటే మంచి పబ్లిక్ రిలేషన్స్ టీమ్ మరొకటి దొరకదని చురకలంటించారు.

**తిప్పికొట్టిన తమిళనాడు బీజేపీ శ్రేణులు:** అన్నామలై వ్యాఖ్యలపై తమిళనాడు బీజేపీ నేతలు తీవ్రంగా స్పందించారు. పార్టీ కార్యదర్శి వినోజ్ పి. సెల్వం స్పందిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత అని, శాంతియుత నిరసనలకు హక్కు ఉన్నట్లే చట్టాన్ని అమలు చేసే అధికారం పోలీసులకు ఉంటుందని స్పష్టం చేశారు. 2011 నాటి వ్యాఖ్యలను నేటి పరిస్థితులకు ఆపాదించడం సరికాదన్నారు. మరోవైపు బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి నారాయణన్ తిరుపతి మాట్లాడుతూ, గతంలో ఓటర్ల జాబితా సవరణను సమర్థించిన అన్నామలై, పార్టీ వీడిన తర్వాత తన వైఖరి మార్చుకోవడంపై ప్రశ్నించారు. ఒక మాజీ ఐపీఎస్ అధికారిగా, సీనియర్ రాజకీయ నేతగా మాటల్లో స్థిరత్వం ఉండాలని హితవు పలికారు.

**"దేశద్రోహం" ముద్రలపై తీవ్ర అసంతృప్తి :** ప్రభుత్వానికి వ్యతిరేకంగా వచ్చే ప్రతీ నిరసన వెనుక విదేశీ శక్తుల హస్తం ఉందనడాన్ని అన్నామలై తోసిపుచ్చారు. ఫారిన్ కంట్రిబ్యూషన్ యాక్ట్ (FCRA) హోం మంత్రిత్వ శాఖ పరిధిలోనే ఉనందున, విదేశీ నిధుల అంశాలపై దర్యాప్తు చేసేందుకు కేంద్రానికి తగినంత యంత్రాంగం ఉందన్నారు. ప్రతీ చిన్న విషయానికి దేశద్రోహం ముద్ర వేసే ధోరణిని ఇకనైనా ఆపాలని, విమర్శలకు ప్రభుత్వం తన పాలనాపరమైన పనితీరు ఆధారంగా సమాధానం చెప్పాలే తప్ప శత్రువులను తయారుచేయకూడదని స్పష్టం చేశారు.

# మరో30ఏళ్లపాటు కాంగ్రెస్‌కు అధికారందక్కదు.

కాంగ్రెస్ నిరసనల వేళ రాహుల్ గాంధీ విదేశీ పర్యటనపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్ర విమర్శలు చేశారు. రాబోయే 30 ఏళ్ల వరకు కాంగ్రెస్ అధికారంలోకి రాదని జోస్యం చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ ఢిల్లీలో కాంగ్రెస్, ప్రతిపక్ష కూటమి నిరసనలు, ధర్నాలు చేపడుతున్న వేళ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనకు వెళ్లడంపై తీవ్ర రాజకీయ దుమారం రేగుతోంది. ఈ అంశంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఘాటుగా స్పందించారు. ఢిల్లీ జల్ బోర్డ్‌కు చెందిన పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన వేదికగా రాహుల్ గాంధీ విదేశీ పర్యటనను ప్రస్తావిస్తూ ఆయనపై తీవ్రస్థాయిలో వ్యంగ్యాస్త్రాలు విసిరారు. సభలో అమిత్ షా మాట్లాడుతూ.. "ప్రస్తుతం మీరు విదేశాల్లో కూర్చుని ఉన్నారు, కాబట్టి నా మాటలు మీకు నేరుగా వినపడవని నాకు తెలుసు. అసలు మీరు విదేశాలకు ఎందుకు వెళ్తారో ఎప్పుడూ చెప్పరు. సరేలే.. అది మీ వ్యక్తిగత విషయం, దాన్ని మేము గౌరవిస్తాం. కానీ ఒకసారి విదేశాల నుంచి ఢిల్లీకి తిరిగి వచ్చిన తర్వాత నా మాటను బాగా వినండి. రాబోయే 30 ఏళ్ల వరకు మీరు దేశంలో అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదు" అని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలు చేపడుతున్న నిరసనలు, ధర్నాల వల్ల ఏమీ సాధించలేరని అమిత్ షా హితవు పలికారు. "ఢిల్లీలో ఒక కొత్త ఆట మొదలైంది. బీజేపీ ప్రభుత్వాలు ప్రజాస్వామ్యబద్ధంగా గెలుస్తుంటే 'ఓట్ల దొంగతనం' అని నెపాన్ని నెట్టేస్తున్నారు. అసలు చొరబాటుదారుల ఓట్లను కాపాడుకోవడానికే కాంగ్రెస్ ఈ రకమైన అసత్య ఆరోపణలు చేస్తోంది. ఎన్నికల్లో గెలిస్తే వ్యవస్థలు మంచివని, ఓడిపోతే కేంద్ర ఎన్నికల సంఘంపై నిందలు వేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారింది. ప్రతిపక్షాల ఈ ప్రతికూల రాజకీయాల వల్లే రాబోయే 30 ఏళ్ల వరకు వారు అధికారానికి దూరంగా ఉంటారు" అని అమిత్ షా స్పష్టం చేశారు.

# 'ఎస్‌ఈసీ ఇకనైనామేల్కోవాలి.. సుప్రీంఆదేశాలకూ విలువలేదా?'

విజయవాడ: సుప్రీంకోర్టు ఆదేశాల అనంతరం కూడా రాష్ట్రంలో ఎన్నికల అక్రమాలు ఆగడం లేదని వైఎస్సార్‌సీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియలో కూటమి నేతలు అడ్డంకులు సృష్టిస్తూ, దాడులకు పాల్పడటమే కాకుండా నామినేషన్ పత్రాలను చించివేస్తున్నారని, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నామినేషన్లు వేస్తే గంజాయి కేసులు పెడతామని, రౌడీషీట్లు తెరుస్తామని పోలీసులు బెదిరిస్తున్నారని తెలిపారు. ఎన్నికల కమిషన్‌కు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా క్షేత్రస్థాయిలో పరిస్థితులు మారడం లేదని, ప్రజాస్వామ్యాన్ని పరి రక్షించేందుకు ఎస్‌ఈసీ తక్షణమే స్పందించి స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని కోరారు. విజయవాడలోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ నేతలు ఆందోళనకు దిగారు. ఎస్‌ఈసీ అనిల్ చంద్ర పునేఠా అపాయింట్‌మెంట్ ఇవ్వడంలో జాప్యం చేయడంతో కార్యాలయంలో బైఠాయించి నిరసన తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియలో అడ్డంకులు, దాడులు, అక్రమ అరెస్టులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ చివరకు ఎస్‌ఈసీకి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడారు.

**సుప్రీం ఆదేశాల తర్వాత కూడా మార్పులేదు.: లేళ్ల అప్పిరెడ్డి:** "సుప్రీంకోర్టు ఆదేశాలు వెలువడిన తర్వాతైనా రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్పందించి, వ్యవస్థలను కాపాడి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తుందని ఆశించాం. పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా క్షేత్రస్థాయిలో పరిస్థితులు మారలేదు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి పలు ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులపై దాడులు, అక్రమ అరెస్టులు జరుగుతున్నాయి. నామినేషన్లు వేస్తే గంజాయి కేసులు పెడతాం, రౌడీషీట్లు తెరుస్తామంటూ పోలీసులు బెదిరిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌చార్జ్‌లను హౌస్ అరెస్టులు చేస్తూ అభ్యర్థులను భయపెడుతున్నారు. నామినేషన్ కేంద్రాల్లో అధికారులకు సమర్పించిన పత్రాలను సైతం లాక్కుని చించివేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు ఎలా వేయగలరు?.

**నిష్పక్షపాత ఎన్నికల కోసం పోరాటం ఆగదు:** ఎన్నికల కమిషన్‌కు వినతిపత్రాలు ఇచ్చి, వాటిని అధికారులకు పంపితే సరిపోదు. క్షేత్రస్థాయిలో వాటి అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. అధికారుల ఏకపక్ష నివేదికలను నమ్మకుండా వాస్తవాలను పరిశీలించాలి. టీడీపీ అభ్యర్థులు అన్ని చోట్లా నామినేషన్లు వేస్తుంటే, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులే ఎందుకు అడ్డంకులు, దాడులు, అరెస్టులను ఎదుర్కొంటున్నారు? ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే నిర్ణయాలు తీసుకుంటే మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం. అవసరమైతే ఎన్నికల కమిషన్ తీరుపైనా పోరాటం చేస్తాం. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగే వరకు వైఎస్సార్‌సీపీ పోరాటం కొనసాగుతుంది" అని లేళ్ల అప్పిరెడ్డి తేల్చి చెప్పారు.

**సుప్రీంకోర్టు మార్గదర్శకాలకూ గౌరవం లేదా?: కల్పలతారెడ్డి:** "గత నాలుగు రోజులుగా రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి వెళ్తుంటే అడ్డుకోవడం, దాడులు చేయడం, అరెస్టులు, హౌస్ అరెస్టులు కొనసాగుతున్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో జరిగిన పరిణామాలే ఇప్పుడు జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్లలోనూ పునరావృతమవుతున్నాయి. ఎన్నికల కమిషన్‌కు పదేపదే ఫిర్యాదులు చేస్తున్నా, చర్యలు తీసుకుంటామని చెబుతున్నారే తప్ప క్షేత్రస్థాయిలో అమలు కనిపించడం లేదు. సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను కూడా ప్రభుత్వం గౌరవించడం లేదు.

ముఖ్యంగా కుప్పంలో మహిళా అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి వెళ్తుంటే వారిపై దాడులు చేయడం, చీరలు లాగి అవమానించడం అత్యంత దారుణం. రాజకీయ ప్రయోజనాల కోసం మహిళల గౌరవాన్ని కూడా పట్టించుకోకుండా ఇంతలా దిగజారుతారా? ఎన్నికల కమిషన్ తక్షణమే స్పందించి మహిళా అభ్యర్థులకు రక్షణ కల్పించాలి, స్వేచ్ఛగా నామినేషన్లు వేసుకునే అవకాశం కల్పించాలి. మాకు న్యాయం జరిగే వరకు న్యాయపోరాటం కొనసాగిస్తాం." అని ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి స్పష్టం చేశారు.

**అక్రమ ఏకగ్రీవాలకు అడ్డుకట్ట వేయాలి: మల్లాది విష్ణు:** "రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి స్వేచ్ఛాయుత వాతావరణం కనిపించడం లేదు. బెదిరింపులు, ప్రలోభాలు, కిడ్నాప్‌లు, దాడులతో ఎన్నికలను ఏకగ్రీవం చేసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వైఎస్సార్‌సీపీ ఎన్నికలు జరగాలని, ప్రజలు తమ ఓటు ద్వారా ఎవరిని ఎన్నుకోవాలో వారే నిర్ణయించాలని కోరుతోంది. సుప్రీంకోర్టు కూడా అభ్యర్థులకు రక్షణ కల్పించి, భద్రత కల్పిస్తూ, సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఎన్నికలు సజావుగా నిర్వహించాలని ఆదేశించింది. కానీ క్షేత్రస్థాయిలో అధికారులు ప్రభుత్వ ఒత్తిడికి లోనవుతున్నారని, పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని మేము ఫిర్యాదు చేశాం. పక్షపాత పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలి. ఓటరు జాబితాల్లో లోపాలు, ప్రజలకు దూరంగా ఉన్న పోలింగ్ కేంద్రాలు, అక్రమ ఏకగ్రీవాల ప్రయత్నాలపై ఎన్నికల కమిషన్ తక్షణమే స్పందించాలి. ఎక్కడైనా తప్పుడు నివేదికలు సమర్పించినా, వైఎస్సార్‌సీపీ శ్రేణులను భయపెట్టినా, అక్రమ ఏకగ్రీవాలకు ప్రయత్నించినా సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల కోసం వైఎస్సార్‌సీపీ పోరాటం కొనసాగిస్తుంది" అని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు స్పష్టం చేశారు.

**జగ్గయ్యపేట మున్సిపల్ ఎన్నికలను రద్దు చేయాలి: తన్నీరు నాగేశ్వరరావు:** "జగ్గయ్యపేట మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల ఉపసంహరణల ప్రక్రియ పూర్తయినా తుది జాబితాను ప్రకటించకుండా అధికారులు జాప్యం చేశారు. మధ్యాహ్నం మూడు గంటలకు ప్రకటించాల్సిన వివరాలను రాత్రి ఏడున్నర గంటలకు ప్రకటించడంతో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏడు గంటలపాటు నిరసన తెలిపాం. ఏ వార్డులో ఎంతమంది అభ్యర్థులు పోటీలో ఉన్నారో తెలియజేయాలని అడిగినా అధికారులు వివరాలు వెల్లడించలేదు. రెండో వార్డుకు చెందిన టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి ఉపసంహరణ పత్రాన్ని ఎస్‌ఐ స్వయంగా తీసుకెళ్లి మున్సిపల్ కార్యాలయంలో అందించిన ఆధారాలు మా వద్ద ఉన్నాయి. మున్సిపల్ సిబ్బంది, కమిషనర్, పోలీసు సిబ్బంది టీడీపీకి అనుకూలంగా వ్యవహరించారనే అనుమానాలు బలపడుతున్నాయి. ఈ పరిణామాలు అప్రజాస్వామికం. కాబట్టి జగ్గయ్యపేట మున్సిపల్ ఎన్నికలను రద్దు చేసి, మళ్లీ నామినేషన్ల ప్రక్రియ నుంచే ప్రారంభించాలి" అని వైఎస్సార్‌సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

# ఘోరప్రమాదం, జిల్లాకలెక్టర్ కారుఢీకొని రైతుమృతి

తమిళనాడు జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈరోడ్ జిల్లా కలెక్టర్ వాహనం ఢీకొని ఓ రైతు మృతి చెందాడు. రైతు బైక్‌పై వెళ్తుండగా కలెక్టర్ వాహనం అనుకోకుండా రైతు బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రైతు చికిత్స పొందుతూ మరణించాడు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కలెక్టర్ వాహనం ఢీకొని రైతు మృతి చెందిన ఘటన తమిళనాడులోని ఈరోడ్ జిల్లాలో జరిగింది . వివరాల్లోకి వెళ్తే.. ఈరోడ్ జిల్లా మేజిస్ట్రేట్ అయిన కందస్వామి, గురువారం తన అధికారిక వాహనంలో గోపిచెట్టిపాలయం వైపు వెళ్తున్నాడు.. ఈ క్రమంలో వెల్లాంగ్ కోయిల్ ప్రాంతానికి చెందిన షణ్ముగం అనే రైతు కూడా స్కూటీపై అదే రూట్‌లో వచ్చాడు. అయితే ప్రమాదవశాత్తు కలెక్టర్ వాహనం రైతు స్కూటీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రైతు షణ్ముగానికి తీవ్ర గాయాలు కాగా.. కలెక్టర్ వాహన డ్రైవర్ అతన్ని రక్షించే ప్రయత్నం చేశారు. ఇంతలో సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వెంటనే రైతును హాస్పిటల్‌కు తరలించారు. అయితే షణ్ముగాన్ని పరీక్షించిన వైద్యులు అతను అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. దీంతో, షణ్ముగం మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్ట్‌మార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై రైతు బంధువులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే షణ్ముగం డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకుని ఇంటికి వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్టు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. అంతకుముందు, కలెక్టర్ ప్రమాదస్థలం నుంచి మరోకారులో ఈరోడ్‌కు బయలుదేరారు. ఈ ప్రమాదంలో ప్రాణనష్టం జరగడంతో రైతు బంధువులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు.

# బాబు సర్కారుపరువు పోయె!

మొత్తం 100చోట్ల మున్సిపల్ ఎన్నికలు జరుగుతుండగా అభ్యర్థులు అధికారులకు అందజేసిన నామినేషన్‌లను అపహరించడం లాంటి అరాచక ఘటనల కారణంగా ఇప్పటికే ఒక చోట ఎన్నిక వాయిదా పడగా.. తాజాగా సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో మరో 19 చోట్ల రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్‌ను సవరిస్తూ ఆదేశాలివ్వడం దేశ ఎన్నికల చరిత్రలోనే అత్యంత అరుదైన ఘటనగా అధికార వర్గాలు అభివర్ణిస్తున్నాయి. ఇప్పటిదాకా ఏదైనా ఎన్నికల విషయంలో కోర్టులు ప్రత్యేకించి సంబంధిత అభ్యర్థులు దాఖలు చేసిన ఫిర్యాదుల విషయంలో స్పందించిన పరిస్థితి ఉందని.. కానీ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో ఏకంగా 20 శాతం చోట్ల అభ్యర్థులు అసలు నామినేషన్లే దాఖలు చేసుకోలేని దుస్థితిపై జోక్యం చేసుకోవడం ఎప్పుడూ, ఎక్కడా ఉత్పన్నం కాలేదనే చర్చ సాగుతోంది.

**హింసాత్మక ఘటనలపై ఎస్‌ఈసీ మౌనంవల్లే.:** రాష్ట్రంలో మునిసిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మొదలైన తొలి పావు గంటలోనే వైఎస్సార్‌సీపీ లోక్‌సభా పక్ష నేత పీవీ మిధున్‌రెడ్డిపై దాడికి తెగబడటం.. ఎంపీ వాహనాల ధ్వంసం.. భద్రతా సిబ్బంది కాల్పుల ఘటనతో పాటు తొలి గంట వ్యవధిలోనే రాయచోటిలో వైఎస్సార్‌సీపీ కార్యాలయంపై అధికార పార్టీ గూండాల దాడి.. వాహనాలకు నిప్పు పెట్టడం లాంటి అరాచకాలతో పచ్చమూకలు పేట్రేగినా ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్న చోట్ల వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు చైర్మన్ పదవులకు నామినేషన్లు దాఖలు చేయలేని పరిస్థితి కనిపిస్తున్నా ఎస్‌ఈసీ తీసుకున్న చర్యలు శూన్యం. స్థానిక ఎన్నికల ప్రక్రియలో నిష్పాక్షిత కోసం ఎస్‌ఈసీకి వైఎస్సార్ సీపీ నేతలు గత నెలన్నర వ్యవధిలో 54 వినతి పత్రాలు సమర్పించి పారా మిలటరీ బలగాల పర్యవేక్షణలో నిర్వహించాలని కోరినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. ఇక మునిసిపల్ నామినేషన్లు మొదలైన నాటి నుంచి పచ్చమూకల దౌర్జన్యాలు, పోలీసుల ద్వారా అడ్డుకుని నామినేషన్లు కూడా దాఖలు చేయనివ్వకుండా అడ్డుకోవడంపై 41 ఫిర్యాదులు ఎస్‌ఈసీకి అందచేసినా ఎలాంటి చర్యలు తీసుకోకుండా బుట్టదాఖలు చేశారు. అధికార పార్టీ అరాచకాలను వివరిస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌తో పాటు గవర్నర్‌కు మాజీ సీఎం వైఎస్ జగన్ వినతిపత్రాలిచ్చినా ఎలాంటి చర్యలు లేకపోవడంతో వైఎస్సార్‌సీపీ న్యాయస్థానాలను ఆశ్రయించాల్సి వచ్చింది.

**మైదుకూరు ఎన్నిక వాయిదా.. బాధ్యులపై చర్యలేవీ?:** అభ్యర్థులు అందజేసిన నామినేషన్లను ఇతరులు ఎన్నికల అధికారి కార్యాలయంలో చొరబడి ఎత్తుకెళ్లారని జిల్లా కలెక్టరు స్వయంగా నివేదిక ఇచ్చారంటూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మైదుకూరు మున్సిపల్ ఎన్నికను వాయిదా వేసింది. అయితే, ఇప్పటి వరకు ఏ ఒక్క ఎన్నికల అధికారిపై గానీ, పోలీసులపైగానీ కనీస చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

**నాడు ఈసీ తప్పించిన అధికారే. నేడు ఏకంగా ఎస్‌ఈసీగా:** ఎన్నికలు జరిగే సమయంలో కేంద్ర ఎన్నికల సంఘం ఎవరైనా అధికారిని ఎన్నికలతో పాటు ఎన్నికలను ప్రభావితం చేసే విధుల నుంచి ఒకసారి తప్పిస్తే ఆ అధికారిని తర్వాత ఏ ఎన్నికల విధుల్లోనూ పాల్గొనకుండా ఈసీ నియంత్రిస్తుందన్న నిబంధన ఉంది. గతంలో మన రాష్ట్రంలో పనిచేసిన ఐఏఎస్ అధికారి ప్రవీణ్‌ప్రకాష్‌ను ఆ నిబంధనతో పలు మార్లు ఎన్నికల విధులకు దూరం పెట్టినట్లు ప్రస్తావిస్తున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న అనిల్ చంద్ర పునేఠ నాటి సీఎం చంద్రబాబు సూచనల మేరకు నడుచుకుంటూ, తమ ఆదేశాలు పాటించలేదనే కారణంతో కేంద్ర ఎన్నికలసంఘం పునేఠను ఎన్నికల విధులనుంచి తప్పించింది. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అనిల్‌చంద్ర పునేఠ తిరిగి ఏ ఎన్నికల విధుల్లోనూ పాల్గొనకూడదు. అలాంటిది 2024లో చంద్రబాబు తిరిగి సీఎం కాగానే అదే అనిల్ చంద్ర పునేఠను ఎస్‌ఈసీగా నియమించడం గమనార్హం.

# ఇన్‌స్టాలోకి సోనియాఎంట్రీ, తొలిపోస్ట్ వైరల్..

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ సోషల్ మీడియా ప్రపంచంలోకి అడుగుపెట్టారు. గురువారం రోజున తొలిసారిగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఖాతాను కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ సోషల్ మీడియా ప్రపంచంలోకి అడుగుపెట్టారు. గురువారం రోజున తొలిసారిగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఖాతాను ప్రారంభించిన ఆమె, తన రాబోయే ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకానికి సంబంధించిన ఫస్ట్ లుక్ నెటిజన్లతో పంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ పుస్తకం నవంబర్ 10న విడుదల కానుంది. ఖాతా ప్రారంభించిన కొద్ది సేపటికే సోనియా గాంధీకి వేలాది మంది ఫాలోవర్లు చేరారు. ప్రస్తుతం ఆమెను 10,700 మందికి పైగా ఫాలో అవుతుండగా, ఆమె తన పిల్లలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు భారత జాతీయ కాంగ్రెస్ అధికారిక ఖాతాను ఫాలో అవుతున్నారు. తన తొలి పోస్ట్‌లో పుస్తక ముఖచిత్రాన్ని పంచుకుంటూ.. "అందరికీ నమస్కారం, మీ అందరితో ఈ క్షణాన్ని పంచుకుంటున్నందుకు నిజంగా కృతజ్ఞురాలిని. 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' తొలిచూపు ఇది. ఇది ప్రేమ, కర్తవ్యం, నష్టం , మనకు చెందిన ఒక స్థానాన్ని కనుగొనడం గురించిన కథ. దీనిని మీతో పంచుకోవడానికి నేను ఎంతగానో ఎదురుచూస్తున్నాను" అని రాసుకొచ్చారు. ప్రియాంకతో ఆత్మీయ క్షణాలు ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన వీడియోలో, సోనియా గాంధీ తన పుస్తకం తొలి ప్రతులను అందుకుంటూ ఎంతో సంతోషంగా కనిపించారు. ఈ ఆనందకర సమయంలో ఆమె తన కుమార్తె, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రాకు తీపి తినిపించి, ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్న దృశ్యాలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. పుస్తక ప్రచురణ , ప్రి-ఆర్డర్లు ఈ ఆత్మకథకు సంబంధించిన ప్రీ-ఆర్డర్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ పుస్తకాన్ని ఆల్ఫ్రెడ్ ఎ. నాఫ్ ప్రచురిస్తుండగా, భారతదేశంలో హార్పర్‌కాలిన్స్ ఇండియా నవంబర్ 10, 2026న ప్రచురించనుంది. హార్పర్‌కాలిన్స్ ఇండియా సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో స్పందిస్తూ.. "మన కాలంలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న రాజకీయ ఆత్మకథలలో 'బిలాంగింగ్' ఒకటి. ఇది ప్రేమ, గుర్తింపు, కర్తవ్యం , అనుబంధం గురించిన ఒక నాటకీయమైన, అత్యంత వ్యక్తిగతమైన కథ. భారతదేశ ప్రయాణంపై ఇది ఒక అరుదైన అంతర్గత దృక్పథాన్ని అందిస్తుంది" అని పేర్కొంది. పెంగ్విన్ ఇండియా స్పష్టత అంతకుముందు, సంపాదకీయ మార్పులపై వచ్చిన విభేదాల కారణంగా పెంగ్విన్ ఇండియా ఈ పుస్తకాన్ని ప్రచురించడానికి నిరాకరించిందనే వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలను పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా తీవ్రంగా ఖండించింది. తాము ప్రచురణకు ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నామని, ప్రచురణ ప్రక్రియలో భాగంగా వాస్తవాలను సరిచూడటం , సలహాలు ఇవ్వడం సాధారణ విషయమని స్పష్టం చేసింది. అయితే, భారతదేశంలో ఈ పుస్తకానికి తాము ప్రచురణకర్తలం కాదని సదరు సంస్థ అధికారిక ప్రకటన విడుదల చేసింది.

# బీభత్సం, భయానకం, ఏపీలోసలాసలా స్థానికం, నెక్స్ఏంజరగనుంది.?

ఏపీ లోకల్ వార్.. సెకండాఫ్ ఎలా ఉండబోతుంది. స్థానికసంస్థల ఎన్నికలంటేనే అంత. పక్కా ఇగోయిస్టిక్. ఎప్పటికప్పుడు నివురుగప్పిన నిప్పులానే ఉంటుంది అక్కడి రాజకీయ వాతావరణం. అధిష్టానాలు వద్దువద్దని వారిస్తున్నా, లీడర్లు జరభద్రం అని హెచ్చరిస్తున్నా, క్యాడర్లు మాత్రం కసిమీదే ఉంటాయి. ఎటువైడు నుంచో ఒక కనుసైగ చేస్తే చాలు రెచ్చిపోడానికి సిద్ధం అనేస్తాయి. ఈసారి కూడా అదే రిపీటైందా? ఎవ్వరు ఎవ్వరికీ తగ్గిన దాఖలా లేదు. ఏపీలో లోకల్‌వార్‌కి షెడ్యూల్ రిలీజై.. ఫస్ట్ చాప్టర్‌లో పురపాలికల్లో నామినేషన్ ఘట్టం మొదలయ్యీ కాగానే, ఊరుపక్క గడబిడ షురూ ఐంది. అటు, సిక్కోలు నుంచి ఇటు అనంతపురం దాకా.. కాస్త అటూఇటూగా అన్నిప్రాంతాలూ వేడెక్కాయి. రాయలసీమలో ఐతే మోతాదు కూసింత ఎక్కువే కనిపించింది. కొన్నిచోట్ల పోలీసులు కూడా గాయపడ్డ సీన్లు కనిపించాయి. 11 జిల్లాల్లో 76 వయొలెంట్ సీన్లు.. పుంగనూరు, రాయచోటి, కడప, తిరుపతిలో ఘోరమైన హింస.. ఎంపీ మిథున్ రెడ్డి కాన్వాయ్‌పై దాడి.. ఇలా ఆధారాలతో సహా కోర్టుకెక్కింది వైసీపీ. తమ అభ్యర్థులను నామినేషన్ కేంద్రాల్లోకి వెళ్లకుండా అధికార పార్టీ అడ్డుకుందని, పోలీసులను అడ్డుపెట్టుకుని, నామినేషన్ పత్రాలను లాక్కొని చింపేశారని తీవ్రమైన అభియోగాలు మోపింది. ప్రతిపక్ష అభ్యర్థులను గృహనిర్బంధం చేస్తున్నారని గగ్గోలు పెట్టింది. గవర్నర్‌కు, స్టేట్ ఎలక్షన్ కమిషనర్‌కు కంప్లయింట్లు కూడా ఇచ్చింది వైసీపీ అధిష్టానం. కానీ, అధికార కూటమి వెర్షన్ ఇంకోలా ఉంది. హింస ఏదైనా జరిగుంటే దానికి మూలం వైసీపీనేనని గట్టిగా వాదిస్తోంది. బయటి వ్యక్తులను, అల్లరి మూకలను పిలిపించి తమ స్థానికులను...

# మున్సిపల్ ఎన్నికలరీషెడ్యూల్.. ఎస్‌ఈసీవివాదాస్పద నిర్ణయం

అమరావతి: ఏపీలో మున్సిపల్ ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల కమిషన్(ఎస్‌ఈసీ) రీషెడ్యూల్ చేసింది 100 పట్టణ, నగర, స్థానిక సంస్థల ఎన్నికలు రీ షెడ్యూల్ చేస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ గురువారం(అక్టోబర్ 22వ తేదీ) రాత్రి 10గంటల ప్రాంతంలో ప్రకటించింది. నవంబర్ 1న మున్సిపల్ ఎన్నికల పోలింగ్, 3న ఫలితాలు వెల్లడించనున్నట్లు తెలిపింది. అయితే నాలుగు మున్సిపాలిటీల్లో మాత్రమే నామినేషన్లు స్వీకరించాలనే వివాదాస్పద నిర్ణయం తీసుకుంది. 19 మున్సిపాలిటీల్లో టీడీపీ నామినేషన్ల ప్రక్రియను అడ్డుకుని అరాచకం సృష్టిస్తే.. ఎస్‌ఈసీ కేవలం నాలుగు చోట్లే తిరిగి నామినేషన్లు స్వీకరించాలని వివాదాస్పద నిర్ణయం తీసుకుంది.

కడపలో 11 వార్డులు, రాజంపేటలో 11 వార్డులు, తిరుపతిలో 18, మైదుకూరులో మెత్తం వార్డులకు నామినేషన్లు స్వీకరించాలని నిర్ణయించింది. రాష్ట్రంలో చాలా చోట్ల నామినేషన్ల అడ్డగింత ప్రక్రియ జరిగితే కేవలం నాలుగు చోట్ల మాత్రమే నామినేషన్లు తిరిగి స్వీకరించాలనే ఎస్‌ఈసీ నిర్ణయంపై వైఎస్సార్‌సీపీ అసంతృప్తి వ్యక్తం చేసింది. ఎస్‌ఈసీ రీషెడ్యూల్ చేసిన దాని ప్రకారం.. ఈ నెల 28వ తేదీన జరగాల్సిన పోలింగ్ నవంబర్ 1కి వాయిదా వేసింది. దీనిలో భాగంగా ఈనెల 25వ తేదీన అభ్యర్థుల జాబితాను ప్రకటించనుంది. మైదుకూరు కూడా ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. కేవలం నాలుగు మున్సిపాలిటీల్లోనే నామినేషన్లు తిరిగి స్వీకరించాలని నిర్ణయించింది.

# సుప్రీంకోర్టు ఆదేశాలుచదివావా ధర్మానా..? అసలు నీకు అర్థమయ్యాయా..?

ఆయనపై చేసిన వ్యక్తిత్వ హననం ప్రజలు మరిచిపోలేదన్నారు. ఇలాంటి చరిత్రఉన్న మీపార్టీ, మీగొడ్డలి పార్టీ అధ్యక్షుడు రాజ్యాంగ సంస్థలు, ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని విమర్శించారు. రాజ్యాంగ వ్యవస్థల పట్ల మీకున్న గౌరవమేమిటో మీ గత చరిత్రే చెబుతోందని అన్నారు. తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్ రెడ్డి ఇచ్చే ఆదేశాల మేరకే గొడ్డలి పార్టీ రౌడీమూకలు క్షేత్రస్థాయిలో బరితెగించి దౌర్జన్యాలకు పాల్పడుతున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు ఆరోపించారు. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం ఉంటే తమ ఉనికికే ప్రమాదమని అల్లర్లు సృష్టించి పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో గులకరాయి, కోడికత్తి నాటకాలతో సానుభూతి పొందేందుకు ప్రయత్నించినట్లే, ఇప్పుడు తామే అల్లర్లు సృష్టించి శాంతిభద్రతలు లేవంటూ సానుభూతి పొందాలనుకుంటున్నారని విమర్శించారు. కానీ ప్రజలు మీ నైజాన్ని ఇప్పటికే తెలుసుకున్నారని, ఇక మీ ఆటలు చెల్లవని హెచ్చరించారు. పుంగనూరులో ఎంపీ కాన్వాయ్‌లో మారణాయుధాలు, మద్యం బాటిళ్లు పెట్టుకుని ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టాలని చూసింది మీ గొడ్డలి పార్టీ కాదా అని సూటిగా ప్రశ్నించారు.ప్రజాక్షేత్రంలో ఘోర పరాజయం తప్పదని ముందే తెలిసిపోయి, కనీసం పోటీ చేయడానికి అభ్యర్థులు కూడా దొరకక, ఇప్పుడు పోలీసులు అడ్డుకుంటున్నారని, ఎన్‌ఓసీలు ఇవ్వడం లేదని కుంటిసాకులు చెబుతున్నారని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. మాది ప్రజాస్వామ్యబద్ధమైన ప్రభుత్వం కాబట్టే రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా తన విధులు నిర్వర్తించగలుగుతోందన్నారు. ఎన్‌ఓసీల అవసరం లేదని స్పష్టం చేయడంతోపాటు, చిన్న ఫిర్యాదు అందినా పూర్తిస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, ఎస్పీలకు ఆదేశాలు ఇచ్చేంత స్వేచ్ఛగా ఎన్నికల కమిషన్ పనిచేస్తోందని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు గొడ్డలి పార్టీ గూండాగిరికి, ఫ్యాక్షన్ సంస్కృతికి రాజకీయంగా సమాధి కట్టడం ఖాయమని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ రాష్ట్రాన్ని అశాంతిపాలు చేయాలని చూసే గొడ్డలి పార్టీ ముఠా నాయకుల్లో ఏ ఒక్కరినీ కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని, చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

ఆయుధం APTEL/25/A4678



# జనసేన,టీడీపీల నుంచి వైసీపీపార్టీలో పలువురుచేరిక



కాజులూరు. అక్టోబర్ 23 నేటి మాఅక్షరం మీఆయుధం

మండలంలోని తణుకువాడలో జనసేన,టిడిపి ల నుంచి పలువురు కార్యకర్తలు వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు.గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బీసీసెల్ కన్వీనర్ పితాని సుబ్రహ్మణ్యం ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కేతా సద్గురుమూర్తి, కేతా జనార్ధనరావు,కేతా వెంకట లక్ష్మిల ఆధ్వర్యంలో సుమారు 50 మంది జనసేన,టీడీపిలకు చెందిన నాయకులు,కార్యకర్తలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాశ్ కండువాలు వేసి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈసందర్భంగా సీనియర్ నాయకుడు కేతా సద్గురుమూర్తి మాట్లాడుతూ 1982 పార్టీ ఆవిర్భావం నుంచి తానూ టీడిపి లోనే కొనసాగుతూ వచ్చానని అయితే ఆ పార్టీలో వచ్చిన కొత్త నాయకత్వాలతో సీనియర్లకు గుర్తింపు తగ్గటం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో తమ బీసీలకు తగిన ప్రాదాన్యత లబిస్తుండటం తో తన అనురచులతో కలసి ఆపార్టీలో చేరానన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలలోనూ, రానున్న సర్పంచ్ ఎన్నికలలోనూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దెయ్యాల వెంకటరమణ, పిఏసిఎస్ మాజీ చైర్మన్ నల్లమిల్లి ఈశ్వర్ రెడ్డి, పార్టీ నియోజకవర్గయువజన విభాగ అధ్యక్షుడు మాదిరెడ్డి పృథ్వీరాగ్, స్థానికనాయకులు రెడ్డిసత్యనారాయణ, రాయుడు లీలాశంకర్,నున్న లక్ష్మణరావు,కుక్కల బాబు, పితాని నాగబాబు, వాసంశెట్టి శ్రీనివాసు,కొప్పుశెట్టి అప్పారావు, టేకుమూడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కోటనందూరు2 వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా తోలెం విజయరాజు నామినేషన్



కోటనందూరు. అక్టోబర్ 23 నేటి మాఅక్షరం మీఆయుధం

కాకినాడ జిల్లా కోటనందూరు మండలంలో నవంబర్ 3వ తేదీన జరగనున్న ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా కోటనందూరు-2 ఎంపీటీసీ స్థానానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా తోలెం విజయరాజు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తోలెం విజయరాజు మాట్లాడుతూ మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ఆశీస్సులతో పాటు, కోటనందూరు మండల నాయకుల సహకారంతో నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటనందూరు నాయకులు కొరుప్రోలు కృష్ణ, వెలగా వెంకటకృష్ణాజి, వత్సవాయి నారాయణమూర్తి రాజు, చింతల వెంకటరమణ, మళ్ల సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు. నవంబర్ 3వ తేదీన జరగనున్న ఎన్నికల్లో కోటనందూరు గ్రామ ప్రజలు తనకు ఓట్లు వేసి గెలిపించాలని తోలెం విజయరాజు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# యనమల రామకృష్ణుడిని పరామర్శించిన ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్



కాకినాడ. అక్టోబర్ 23 నేటి మాఅక్షరం మీఆయుధం

అనారోగ్యంతో కాకినాడ ట్రస్ట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడిని గురువారం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పరామర్శించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆసుపత్రికి వెళ్లిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్,వైద్యులతో మాట్లాడి యనమల రామకృష్ణుడి ఆరోగ్య పరిస్థితినిఅడిగితెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ పంపించిన పుష్పగుచ్ఛాన్ని ఆయనకు అందజేశారు. రాజకీయ రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన యనమల రామకృష్ణుడు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలో కొనసాగాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఆకాంక్షించారు.

# కోటనందూరు జడ్పీటీసిఅభ్యర్థిగా గంట అమ్మాజీ నామినేషన్.



కాకినాడ. అక్టోబర్ 23 నేటి మాఅక్షరం మీఆయుధం

కాకినాడ జిల్లా కోటనందూరు మండలం కోటనందూరు గ్రామానికి చెందిన గంట అమ్మాజీ తండ్రి రావాడ సోమరాజు అనే గుడబ్బాయి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి అధిష్టానం పిలుపు మేరకు గతంలో సర్పంచిగా జడ్పిటిసి గా ఎంపీటీసీగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి పొందిన తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతూ తన కుమార్తెను 2026 ప్రాదేశిక ఎన్నికలలో జడ్పిటిసి అభ్యర్థిగా అధిష్టానం నిర్ణయించగా గురువారం కాకినాడలో నామినేషన్ దాఖలు చేశారు. ఆమెతోపాటుగా డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు, అంకమ రెడ్డి సత్యనారాయణ, పంపన బోయిన శివన్నారాయణ, చందక శ్రీను, కొరుప్రోలు రఘునాథ, అంకపరెడ్డి వెంకటేష్, పల్లా కిషోర్, ముక్కుడుపల్లి లోవ, దార్ల గోపి, జాన్ విక్టర్ గ్రామ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారమేనామినేషన్ల స్వీకరణ: కలెక్టర్ వెట్రిసెల్వి!

ఏలూరు. అక్టోబర్ 23 నేటి మాఅక్షరం మీఆయుధం

ఏలూరు జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియను నిబంధనల ప్రకారం ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు ఏలూరు జిల్లాలో జెడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో,ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం ఆర్ఓలు,ఏఆర్ఓలు,ఇతర సిబ్బందితో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల కమిషన్ రూల్స్ కచ్చితంగా పాటించాలి అని ముందు వచ్చిన వారికి ముందే ప్రాతిపదికన నామినేషన్లు స్వీకరించాలి అని సమయానికి కేంద్రానికి వచ్చిన ప్రతి ఒక్కరి నుంచి పత్రాలు తీసుకోవాలి అన్నారు.నామినేషన్ పత్రాలతో పాటు సమర్పించాల్సిన సర్టిఫికెట్లను చెక్ లిస్ట్ ద్వారా సరిచూసుకోవాలి. ఏవైనా పత్రాలు తక్కువైతే వెంటనే అభ్యర్థులకు సమాచారం అందించాలి అని అక్టోబర్ 23 (శుక్రవారం) నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలి అని సమస్యాత్మక ప్రాంతాల్లో అవసరమైతే పోలీసులతో చర్చించి డ్రోన్ కెమెరాల నిఘా ఉంచాలి అని ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్ అధికారులు పూర్తి అవగాహనతో పనిచేయాలి అని ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్



గౌడ,నూజివీడు సబ్ కలెక్టర్ బి.వినూత్న,అసిస్టెంట్ కలెక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి,జెడ్పీ సీఈఓ కృష్ణ మోహన్ మరియు ఆర్డీఓలు పాల్గొన్నారు.

# పెనుగొండలో ఎంపీటీసీ పోరు రసవత్తరం: 35 మంది పోటీ



పెనుగొండ. అక్టోబర్ 23 నేటి మాఅక్షరం మీఆయుధం

పెనుగొండ మండలంలో ఎంపీటీసీ ఎన్నికల బరిలో మొత్తం 35 మంది అభ్యర్థులు నిలిచారు. టీడీపీ నుంచి 14, వైసీపీ నుంచి 12 మంది పోటీలో ఉన్నారు. మండలంలో ఎంపీటీసీ ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారింది. అందించిన పార్టీ వారీ అభ్యర్థుల జాబితా ప్రకారం మొత్తం 35 మంది బరిలో నిలిచారు. తెలుగుదేశం పార్టీ 14 మంది అభ్యర్థులతో అగ్రస్థానంలో ఉండగా, వైఎస్సార్‌సీపీ 12 మందితో రెండో స్థానంలో ఉంది. జనసేన పార్టీ ఐదుగురిని, సీపీఎం ఇద్దరిని బరిలోకి దింపింది. బీజేపీ నుంచి ఒకరు, స్వతంత్ర అభ్యర్థిగా మరొకరు పోటీలో ఉన్నారు.తెలుగుదేశం పార్టీ (టీడీపీ): 14 మంది – వైఎస్సార్‌సీపీ: 12 మంది – జనసేన పార్టీ: 5 మంది – సీపీఎం: 2 మంది – బీజేపీ: 1 అభ్యర్థి – స్వతంత్ర అభ్యర్థి: 1 అభ్యర్థుల్లో 26 మంది పురుషులు.. ఏడుగురు మహిళలు మొత్తం అభ్యర్థుల్లో 26 మంది పురుషులు, ఏడుగురు మహిళలు ఉన్నారు. జనసేన జాబితాలో ఒక తిరుగుబాటు అభ్యర్థి, స్వతంత్రంగా ఒకరు ఉన్నట్లు అందించిన పట్టికలో పేర్కొన్నారు. దీంతో మొత్తం ఇద్దరు పార్టీ అభ్యర్థుల జాబితాలకు వెలుపల పోటీలో ఉన్నట్లు వివరాలు సూచిస్తున్నాయి. టీడీపీ, వైసీపీ మధ్య ప్రధాన పోటీ? అభ్యర్థుల సంఖ్యను పరిశీలిస్తే టీడీపీ 14 మందితో ముందుండగా, వైసీపీ 12 మందితో గట్టి పోటీ ఇచ్చేందుకు సిద్ధమైంది. జనసేన ఐదుగురు అభ్యర్థులతో బరిలో ఉండగా, ఇతర పార్టీల అభ్యర్థులు కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. అభ్యర్థుల బలాబలాలు, స్థానిక రాజకీయ సమీకరణాలు, ఓటర్ల మద్దతు ఫలితాలపై ప్రభావం చూపనున్నాయి.మొత్తంగా పెనుగొండ మండలంలో ఎంపీటీసీ ఎన్నికలు రాజకీయ పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. అభ్యర్థుల ప్రచారం ఊపందుకుంటున్న నేపథ్యంలో గ్రామాల వారీగా ఓటర్ల మద్దతు ఎవరికి లభిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

# ఏలూరుజిల్లాలో ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల ప్రక్రియ



ఏలూరు. అక్టోబర్ 23 నేటి మాఅక్షరం మీఆయుధం

ఏలూరు జిల్లాలో జెడ్పీటీసి, ఎంపీటీసి నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఏలూరు జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన జడ్పీటీసి,ఎంపీటీసి నామినేషన్ల ప్రక్రియ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంది.ఏలూరులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు. ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రతి కేంద్రానికి ఒక ఎస్సైని,సమస్యాత్మక ప్రాంతాలలో సీఐ స్థాయి అధికారులను ప్రత్యేక ఇన్‌చార్జ్‌లుగా నియమించారు.నామినేషన్ దాఖలుకు అభ్యర్థితో పాటు కేవలం ఇద్దరిని మాత్రమే కేంద్రంలోకి అనుమతించారు. నామినేషన్ల సమయంలో బెదిరింపులు లేదా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్,అత్యవసర నెంబర్ 112 లేదా ప్రత్యేక నెంబర్ 9550351100 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని ఎస్పీ సూచించారు.అభ్యర్థులందరికీ పూర్తి భద్రత ఉంటుందని,ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేందుకు అన్ని రాజకీయ పార్టీలు,అభ్యర్థులు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# దీపావళిబాణాసంచా తయారీ,నిల్వ,విక్రయాలలో భద్రతా ప్రమాణాలుతప్పనిసరిగా పాటించాలి..

- » అక్టోబర్ 31వ తేదీలోగా లైసెన్సుల రెన్యువల్, తాత్కాలిక విక్రయ కేంద్రాల అనుమతుల కోసం దరఖా స్తులు స్వీకరణ...
- » నవంబర్ 4వ తేదీనాటికి అనుమతులజారీ ప్రక్రియ పూర్తిచేయాలి
- » జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



కాకినాడ. అక్టోబర్ 23 నేటి మాఅక్షరం మీఆయుధం

దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా తయారీ,నిల్వ, విక్రయాలు, వినియోగంలో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసు కోకుండా సంబంధిత శాఖల అధికారులు పటిష్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో దీపావళి బాణాసంచా తయారీ యూనిట్లు, విక్రయ కేంద్రాలు, నిల్వకు సంబంధించిన లైసెన్సుల జారీ, రెన్యువల్ ప్రక్రియ, భద్రతా ఏర్పాట్ల సన్నద్ధతపై వివిధశాఖల జిల్లాస్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ అసిస్టెంట్ కలెక్టర్ ప్రియాతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు.

# పెద్దాపురంలో స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన ఐజీ అశోక్ కుమార్



పెద్దాపురం. అక్టోబర్ 23 నేటి మాఅక్షరం మీఆయుధం

పెద్దాపురంలో మున్సిపల్ కౌంటింగ్ కేంద్రం, ఎంపీటీసీ/జెడ్పీటీసీ నామినేషన్ బందోబస్తును పరిశీలించిన ఐజీ అశోక్ కుమార్, ఎస్పీ బిందు మాధవ్. పటిష్ట భద్రతకు ఆదేశం.కాకినాడ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ జోరందుకుంది. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం ప్రశాంతంగా ముగియగా, నేటి నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో ఎన్నికల భద్రత, బందోబస్తు ఏర్పాట్లను ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్ స్వయంగా పరిశీలించారు. పెద్దాపురంలో మున్సిపల్ ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ కేంద్రాన్ని ఐజీ...జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రానికి సంబంధించిన పూర్తి వివరాలను మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి ఐజీకి వివరించారు. ఈ సందర్భంగా మీడియాతో ఐజి అశోక్ కుమార్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో ఇప్పటివరకు ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. ఇక నేటి నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభమైందని...రాబోయే రెండు రోజులు భారీగా నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామన్నారు. దీనికి తగినట్లుగానే అన్ని మండల హెడ్ క్వార్టర్లలో, జెడ్పీ కార్యాలయాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు. ఒకేసారి ఎక్కువ మంది వచ్చి ర్యాలీలు నిర్వహించాలనుకుంటే.. సంబంధిత డీఎస్పీ, సీఐ, ఎస్సైల అనుమతి తీసుకోవాలని సూచించారు. రద్దీని తగ్గించి, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు గత ఎన్నికల అనుభవాలు, ప్రస్తుత పరిణామాలను బట్టి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేశామని. స్థానికఅధికారులు, రెవెన్యూసిబ్బందితో సమన్వయంచేసుకుంటూ ముందుకెళ్తున్నామన్నారు. ఎన్నికల రోజు గొడవలకు పాల్పడే అవకాశం ఉన్నవారిని ముందస్తుగా గుర్తించి బైండ్ ఓవర్ చేయడంతో పాటు, నాన్-బెయిలబుల్ వారెంట్లన్నీ దాదాపుగా ఎగ్జిక్యూట్ చేసినట్లు ఐజి వెల్లడించారు. నామినేషన్ల ముగింపు తర్వాత ప్రచార పర్వం, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని మరింత కఠినంగా అమలు చేస్తామని. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలన్నీ పూర్తిగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా పక్కా చర్యలు తీసుకుంటున్నామని ఐజి అశోక్ కుమార్ స్పష్టం చేశారు.

# జనసేనకుబిగ్‌షాక్.. వైఎస్సార్‌సీపీలో చేరిన పాఠంశెట్టి దంపతులు



జగ్గంపేట. అక్టోబర్ 23 నేటి మాఅక్షరం మీఆయుధం

జనసేనకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గానికి చెందిన జనసేన కీలక నేత పాఠంశెట్టి సూర్యచంద్ర దంపతులు వైఎస్సార్‌సీపీలో చేరారు. గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆపార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమక్షంలో పాఠంశెట్టి సూర్యచంద్ర, ఆయన సతీమణి శ్రీదేవితో పాటు వారి ముఖ్యఅనుచరులు వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. ఈసందర్భంగా వైఎస్‌జగన్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

**నియోజకవర్గంలో బలమైన పట్టు:** జగ్గంపేట నియోజకవర్గ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పాఠంశెట్టి సూర్యచంద్ర మూడుసార్లు బూరుగుపూడి గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థిగా, 2024 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా జగ్గంపేట నియోజకవర్గం నుంచి పోటీ చేసి గణనీయమైన ఓట్లు సాధించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ తోట నరసింహంతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

**ఎన్నికలహామీలు పదిశాతం కూడా అమలుచేయలేదు:** పాఠంశెట్టి సూర్యచంద్ర 'వైఎస్సార్‌సీపీలో చేరడం చాలా సంతోషంగా ఉంది. గత 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటూ గ్రామస్థాయి నుంచి ప్రజలకు సేవ చేస్తున్నాను. మూడు సార్లు సర్పంచ్‌గా పనిచేసి, మా గ్రామాన్ని అభివృద్ధి చేసి రాష్ట్రంలోని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలిపాను. 2019లో జనసేన పార్టీ తరఫున పోటీ చేసిన తర్వాత కూడా ఐదేళ్లపాటు రాత్రింబవళ్లు ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం పోరాడాను. 2024 ఎన్నికల్లో జగ్గంపేట నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 12,531 ఓట్లు సాధించాను. ఎన్నికల తర్వాత కూడా ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని నిలదీస్తున్నాను. వైఎస్ జగన్ నాయకత్వంపై నమ్మకంతో, తోట నరసింహం గారి ఆధ్వర్యంలో నా భార్య శ్రీదేవి, మా అనుచరులతో కలిసి వైఎస్సార్‌సీపీలో చేరడం గర్వంగా భావిస్తున్నాను. వైఎస్సార్‌సీపీ కార్యకర్తగా జగ్గంపేట నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి, ప్రజలకు మేలు జరిగేలా పనిచేస్తాను. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పేరుతో ఎన్నో హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైంది. కనీసం పది శాతం హామీలైనా నెరవేర్చకుండా ప్రజలను మళ్లీ ఓట్లు అడగడానికి వస్తున్న కూటమి నాయకులను ప్రజలు నిలదీయాలి. పెన్షన్లు, ఇళ్లు, స్థలాలు, ఇతర సంక్షేమ పథకాల పేరుతో ఇంటింటికీ వెళ్లి హామీలు ఇస్తున్న నాయకులను గత రెండున్నరేళ్లలో ఏం చేశారని ప్రశ్నించాలి. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్, మేయర్, వార్డు సభ్యుల స్థానాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. వైఎస్ జగన్ గారు మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే వరకు, రాష్ట్ర ప్రజలకు మేలు జరిగే వరకు నా శక్తివంచన లేకుండా పనిచేస్తాను' అని స్పష్టం చేశారు.

# జోరువానలోనూ నల్లా శ్రీధర్ ఎన్నికలప్రచారం

➢ అమలాపురంలోని 30, 31వ వార్డుల్లో అభ్యర్థులతో కలిసి ఇంటింటి ప్రచారం..







అమలాపురం. అక్టోబర్ 23 నేటి మాఅక్షరం మీఆయుధం

అమలాపురం మున్సిపల్ ఎన్నికల్లో కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి నల్లా శ్రీధర్, 30వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కాలే పవిత్ర పద్మజ, 31వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దంగేటి కుసుమకుమారితో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వార్డుల్లో ప్రచారం కొనసాగించారు. ఇంటింటికి తిరిగి కూటమి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని వార్డు ప్రజలను అభ్యర్థించారు. ఈకార్యక్రమాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు. 30వ వార్డులో భాస్కర్ల రామకృష్ణ, పెద్దిరెడ్డి సాయి పుల్లయ్య నాయుడు, పెద్దిరెడ్డి రాంబాబు, చిక్కాల అబ్బు, యండమూరి శివకేశవ, కాలే సత్య, వాల్మీకి వీర్రాజు, అప్పన్న భైరవమూర్తి, మద్దుల రవి, పెద్దమల్లు మణికంఠ, యండమూరి సత్తిబాబు, ఘంటసాల వీరబాబు 31వ వార్డులో యేడిద శ్రీను, పెద్దిరెడ్డి నాయుడు, దున్నాల వాసు, దంగేటి మధు, దంగేటి నాగు, సుంకర భవాని, కొప్పుల బాబీ, గంపల గోవింద్, గుమ్మళ్ల చిన్న, ఆకుల బాబీ, మొగలి శ్రీను, తోమాంద్రు గోపి, ఆకుమర్తి రాజు, విప్పర్తి నాని స్వామి, మొగలి దుర్గాప్రసాద్, వాస్తేరు వర్మ తదితరులు పాల్గొని ప్రచారం నిర్వహించారు.

# దసరాఉత్సవాలతో దద్దరిల్లినఅమలాపురం

## ఉత్సవాలను తిలకించిన ప్రజాప్రతినిధులు.





అమలాపురం. అక్టోబర్ 23 నేటి మాఅక్షరం మీఆయుధం

అమలాపురం దసరా మహోత్సవాల సందర్భంగా మహిపాల వీధి, నల్లా వీధి, గండువీధి, రవణం మల్లయ్య వీధి, రవణం వీధి, శ్రీరాంపురం మరియు కొంకాపల్లి వీధుల్లో వాహనాలను సందర్శించిన కూటమి ప్రజా ప్రతినిధులు మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ గంటి హరీష్ బాలయోగి, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, గంధం పల్లంరాజు, చెరుకూరి సాయిరాం పాల్గొనిచారిత్రక అమలాపురం దసరా ఉత్సవాలను, సంప్రదాయ తాలింఖానా విన్యాసాలను తిలకించి, ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. కోనసీమ ప్రత్యేకతను, చాటే సుప్రసిద్ధ అమలాపురం దసరా మహోత్సవాలు ప్రాచీన 'చెడీ తాలింఖానా'యుద్ధ విన్యాసాల వేడుకలను ప్రజా ప్రతినిధులు తిలకించారు. పట్టణంలోని ప్రముఖ వీధులైన మహిపాల వీధి, నల్లా వీధి, గండువీధి, రవణం మల్లయ్య వీధి, రవణం వీధి, శ్రీరాంపురం, కొంకాపల్లి వీధులలో పర్యటిస్తూ స్థానిక ప్రజలు, యువకులు, ప్రాచీన తాలింఖానా క్రీడాకారులు, కూటమి శ్రేణులను కలుసు కున్నారు.

# నేదునూరు వద్ద ఘోర ప్రమాదం

## అమలాపురం ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే





అమలాపురం. అక్టోబర్ 23 నేటి మాఅక్షరం మీఆయుధం

అయినవిల్లి మండలం నేదునూరు సమీపంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాద బాధితులను అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు పరామర్శించారు. అయినవిల్లి నుండి అంబాజీపేట మండలం మాచవరం వెళ్తున్న పెళ్లి బృందం ప్రయాణిస్తున్న బొలెరో వాహనం నేదునూరు వద్ద వర్షం కారణంగా మట్టిలో దిగబడి బోల్తా పడింది. ప్రమాద సమయంలో వాహనం లో సుమారు 50 మంది ప్రయాణిస్తుండగా, 35 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే క్షతగాత్రులను అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అమలాపురం ఏరియా ఆసుపత్రికి చేరుకుని బాధితులను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. క్షతగాత్రులకు అత్య వసర, మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. అమలాపురంలో 'శ్రీనిధి హాస్పిటల్'లో అత్యవసర చికిత్స పొందుతున్న ముగ్గురి పరిస్థితిపై ఎమ్మెల్యే ఆనందరావు శ్రీనిధి హాస్పిటల్ వైద్యులకు స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్యం అందించాలని ప్రత్యేకంగా సూచించారు. బాధితులకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గాయపడిన వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సలహా మేరకు వారిని మెరుగైన చికిత్స కోసం కాకినాడకు తరలించారు.

# కాంగ్రెస్‌పార్టీ చైర్మన్‌అభ్యర్థి ముషిణి ఎస్.కె.ఎన్.మణి ఎన్నికలప్రచారం



అమలాపురం. అక్టోబర్ 23 నేటి మాఅక్షరం మీఆయుధం

అమలాపురం హైస్కూల్ సెంటర్ వద్ద చైర్మన్ అభ్యర్థి ఎన్నికల ప్రచారాన్ని సిడబ్ల్యుసి మెంబర్, మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ. గిడుగు రుద్రరాజు ప్రారంభించారు. ఇంటింటికి, హై స్కూల్ సెంటర్లో ప్రతి షాప్ కి తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాల ని కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కొత్తూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేకేసి రాష్ట్ర అధికార ప్రతినిధి వంటెద్దు బాబి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లు ముసిణి రామకృష్ణారావు, జిల్లా ఉపాధ్యక్షులు దేవరపల్లి రాజేంద్ర బాబు, వాకపల్లి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడుపూడి శ్రీనివాసరావు, ఏలేశ్వరపు రాధాకృష్ణ, డబ్ల్యూ.ఏ.జె.రెడ్డి బాబు, యల్లమెల్లి వెంకటేశ్వర రావు, యల్లమెల్లి ధనరాజు, ముషిణి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాట్రేనికోన జడ్పీటీసి వైసిపిఅభ్యర్థినిగా చొల్లంగి శ్రీలక్ష్మి



కాట్రేనికోన. అక్టోబర్ 23 నేటి మాఅక్షరం మీఆయుధం

కాట్రేనికోన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థినిగా నామినేషన్ వేసిన లక్ష్మీవాడ మాజీ సర్పంచ్ చొల్లంగి శ్రీలక్ష్మి వెంకటేశ్వరరావు ఈకార్యక్రమంలో ఏడిద సుబ్బు, కాశి హనుమంతరావు, సంసాని నాగేశ్వరావు, సాకా బాలరాజు, వంకా ఏడుకొండలు, బీర సత్యనారాయణ, గుత్తాల సత్తిపండు, కాంద్రేగుల నాగప్రసాద్, విత్తనాల చిరంజీవి పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# కురసాల శివబాబు కుమార్తెను ఆశీర్వదించిన దాట్ల పృథ్వీరాజు, నడింపల్లి శివరాజు



ముమ్మిడివరం. అక్టోబర్ 23 నేటి మాఅక్షరం మీఆయుధం

ముమ్మిడివరం మండలం అనాతవరం గ్రామంలో కురసాల శివబాబు కుమార్తె శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొన లేకపోయిన కారణంగా గురువారం ప్రత్యేకంగా శివ బాబు గృహానికి హాజరై శ్రీమంతం చేసుకున్న దంపతుల ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దాట్ల పృధ్వీరాజ్, తాడి నరసింహారావు, నడింపల్లి శివ రాజు, ఈ కార్యక్రమంలో వలవల శ్రీను, అందే శ్రీను, మునుకోటి బాబి, పెయ్యల వెంకటరమణ, మునుకోటి ఏసు బాబు నాయుడు, నల్లా ఆండాల దేవి, యాళ్ల ఉదయ్, రామదాసు నాగబాబు, వలవల కిరీటి, గోకరకొండ చిన్న తదితరులు పాల్గొన్నారు.

# చల్లపల్లి ఎంపీటీసీ-1గా పినిపే జయరాజు నామినేషన్



ఉప్పలగుప్తం. అక్టోబర్ 23 నేటి మాఅక్షరం మీఆయుధం

కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి ఎంపీటీసీ-1 వైసీపీ అభ్యర్థిగా నేత కుంచే రమణారావు సమక్షంలో పినిపే జయరాజు నామినేషన్ దాఖలు చేశారు. ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ-1 అభ్యర్థిగా పినిపే జయరాజు నామినేషన్ దాఖలు చేశారు. అమలాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు కుంచే రమణారావు సమక్షంలో ఈ నామినేషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పినిపే జయరాజు కి తమ మద్దతు తెలియజేసారు. వైస్సార్సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో నామినేషన్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా, ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు సాగాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం అధికసంఖ్యలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు

# నామినేషన్లు వేసిన జడ్పీటిసి, ఎంపీటీసీ అభ్యర్థులు భారీబందోబస్తు ఏర్పాటుచేసిన పోలీసులు.









అమలాపురం. అక్టోబర్ 23 నేటి మాఅక్షరం మీఆయుధం

అమలాపురం ఈదరపల్లి వంతెన ఎండిఓ ఆఫీస్ వద్ద జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా గురువారం నామినేషన్ వేసిన ఆయా పార్టీల అభ్యర్థులు, జిల్లా నలుమూల నుండి జడ్పిటిసి అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. ఉప్పలగుప్తం మండలం జనసేన పార్టీ తరపున ఆకుల బుజ్జి సతీమణి లక్ష్మీ నరసయ్యమ్మ అభిమానులతో భారీ ర్యాలీగా వచ్చి జనసేన తరపున నామినేషన్ వేశారు. పి.గన్నవరం జడ్పిటిసి అభ్యర్థిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి కె.రోజా వాణి నామినేషన్ వేశారు. కాంగ్రెస్ తరపున 15 నామినేషన్లు వేశారు. సమనస, రంగాపురం ఎంపీటీసీ కూటమి అభ్యర్థిగా నామినేషన్ వేసిన అక్కిశెట్టి వరలక్ష్మి, కామనగరువు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులుగా రాజులపూడి నాగేశ్వరరావు, రాయుడు శ్రీను నామినేషన్ వేశారు. రెండో రోజు ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమైన నామినేషన్ పర్వం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. ఈ సందర్భంగా ఉదయం నుండి ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాలతో టౌన్ సి.ఐ పి.వీరబాబు ఆధ్వర్యంలోఎస్ఐ కె.ఎమ్. జోషి, ట్రాఫిక్ ఎస్.ఐ ఏసుబాబు భారీ బందోబస్తు నిర్వహించారు. అంబాజీపేట అమలాపురం బండాలంక వెళ్లే వాహనదారుల కు, బాటసారులకు ఏ ఇబ్బంది లేకుండా ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించారు. సీ.ఐ పి. వీరబాబు.

Edited Printed, Published Owned by DADALA TRIMURTHULU Printed at Rainbow Printers, Dr.No.6 84, Saibaba Puntha Road, Hukumpeta, Rajamahendravaram Rural, East Godavari District-533107, Andhra Pradesh Published af"7-18/1 GMC Balayegi Colony, Anathavaram DR.BR.AMBEDKAR KONASEEMA DISTRICT, PIN 533222 Editor: Dadala Trimurthulu, APTEL/25/A4678, Cell:7660950331